ప్రజాశక్తి

గురువారం 1 జనవరి 2026

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - సైదాపురం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన్‌మంత్ - వన్ విలేజ్ కార్యక్రమం నాలుగో వారం బుధవారం మండలంలోని ఊటుకూరులో జరిగింది. సర్పంచ్ పెంచల య్య, అధ్యక్షత వహిం చారు. తహ శీల్దార్ సుభద్ర ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గ్రామానికి చెందిన ప్రజలు రెవెన్యూ సమస్యలపై పది అర్జీలను సమర్పించారు.

'సింహపురి'కి కొత్త సొగసులు..!

నూతన వసంతంలోకి కోటి ఆశలతో ప్రజలు అడుగుపెడుతున్నారు. 2025కు వీడ్కోలు చెప్పి 2026కు స్వాగతం పలికారు.. నూతన సంవత్సర వేళ నగరంతోపాటు అనేక ప్రాంతాలు ప్రజలతో కిక్కిరిశాయి.. కొత్త దుస్తులు, పిండి వంటలు, స్వీట్స్, కేకేలు, పండ్లతో సందడి చేశారు. నెల్లూరు నగరంలోని ప్రధాన కూడళ్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. కొత్త సంవత్సరం వచ్చినప్పుడల్లా తమ జీవితాలు మారు తాయని, వెలుగులు వస్తాయని ఆశపడుతుంటారు. ప్రజల జీవితాల్లో ప్రభుత్వ విధానాలు పెను మార్పులు తీసుకొస్తున్నాయి. కొత్త ప్రభుత్వాలు మారడం కాదు.. విధానాలు మారాలి... నిత్యావసర ధరలు రోజు రోజుకు ఆకాశానంటుతున్నాయి.. కార్మికులు, చిరుద్యోగుల వేతనాలు మాత్రం పెద్దగా మారడం లేదు. నెల్లూరులో నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కోసం.. రైతులు మద్దతు ధర కోసం.. మహిళలు నిత్యావసర ధరలు అదుపులో ఉండాలని కోరుతున్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాలు లేని నెల్లూరు కావాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ఈ ఏడాదంతా ప్రజలకు చేదు గుర్తులు మిగల్చలా. కొత్త ఏడాదిలోనైనా తమ జీవితాలు బాగుపడుతాయనే ఆశతో నూతన సంవత్సరంలోకి కోటి ఆశలతో అడుగు పెడుతున్నారు.

- ◆4 డివిజన్లు, 36 మండలాలు
- ◆నేటి నుంచి అమల్లోకి..
- ◆ప్రజలు ప్రశాంత జీవనం సాగించాలి
- ◆ఉద్యోగం...ఉపాధి దొరకాలి ..
- ◆నిత్యవసర ధరలు నియంత్రించాలి
- ◆కార్మికులకు కనీస వేతనాలు అందాలి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నూతన సంవత్సరంలోకి అడుగెడుతున్నారు..మార్పు వస్తుందని ఆశపడుతున్నారు.. క్యాలెండర్లో రోజులు, నెలలు, సంవత్సరాలు మారుతున్నా . ప్రజల జీవన విధానంలో పెద్దగా మార్పు కనిపించడం లేదు. 2026 లోనైనా తమకు తమ కుటుంబాలకు మంచి జరగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో అశాంతి కనిపిస్తోంది.. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలతో యువత జోగుతున్నారు. నిత్యావసర ధరలు, ఉప్పు, పప్పు, నూనె, ఇలా ప్రతి వస్తువు ధరలు పేద, మధ్య తరగతి జనాలకు అందుబాటులో లేకుండా పోయాయి. ఇటీవల కాలంలోనే నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. నూనె, పప్పు ధరలు రూ 50 నుంచి రూ 70 వరకు పెరిగాయి. కూరగాయల ధరలు అంతే స్థాయిలో ఉంటున్నాయి. ఎన్నికల సమయంలో ప్రజలకు ఆమోదయోగ్యమైన విధానాలు చెబుతారు. గెలిచిన తర్వాత ప్రజల గురుంచి పట్టించుకోవడం లేదు. గత ఏడాది అనేక అశలు పెట్టుకున్నారు. ఇటీవల రామాయటప్నం పోర్టు , బిపిసిఎల్ ప్రాజెక్టు రూ 95 వేల కోట్లతో ఏర్పాటు చేయడానికి కేంద్రం సానుకూలత ప్రదర్శించింది. ఇది జరిగితే ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణతో రామాయపట్నం, బిపిసిఎల్ ప్రాజెక్టులు ప్రకాశం జిల్లాలో కలిశాయి. నేటి నుంచి అమల్లోకి వస్తున్నాయి. దగదర్తి విమానాశ్రయం కూడా కలగానే కనిపిస్తుంది. ఈ ఏడాదైనా అది పట్టాలెక్కుతుందని భావిస్తున్నారు. కృష్ణపట్నం పోర్టు అభివృద్ధి ఆగిపోయింది. కంటైనర్ టెర్మినల్ తరలిపోయింది. సుమారు 10 వేల మంది ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయారు. మళ్లీ పూర్వ వైభవం వస్తుందని ఉద్యోగులు, కార్మికులు ఆశపడుతున్నారు. రైతులు ఈ ఏడాది పెద్ద ఎత్తున వరిసాగు చేశారు. మద్దతు ధర ప్రకటిస్తున్నా దళారులు, మిల్లర్లు మోసం చేస్తున్నారు. పండించిన పంటకు ఈ ఏడాదైనా మంచి ధరలు వస్తాయని ఆశ పడుతున్నారు. తెల్లరాయి మైనింగ్, సిలికా లీజుదారులు గత ప్రభుత్వంలో పడ్డ ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వారికి ఈ ఏడాదైనా మంచి చేస్తుందని ఆశపడుతున్నారు. గత ఏడాది తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరు, కోట, చిల్లకూరు మండలాలు ఇప్పుడు నెల్లూరు జిల్లాలో కలిశాయి. నాలుగు డివిజన్లు, 36 మండలాలుగా నేటి నుంచి కొత్త నెల్లూరు జిల్లా రూపురేఖలు మారుతున్నాయి. కోటి ఆశలతో ఈ ఏడాదికి స్వాగతం పలుకుతున్నారు. ప్రభుత్వ పెద్దలు ఏం చేస్తారో చూడాలి

జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యం

కలెక్టర్ హిమాన్షు శుక్లా

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వ్యవసాయం, రెవెన్యూ, పరిశ్రమలు, గృహ నిర్మాణం తదితర కీలక రంగాల్లో పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జెసి మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ కుమార్ లతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైమరీ సెక్టార్ విభాగంలో తాను కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు చాలా మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. అగ్రికల్చర్ విభాగంలో ఛాంపియన్ ఫార్మర్ అనే కాన్సెప్ట్ను తీసుకొచ్చామన్నారు. దీన్ని సిఎం తీసుకెళ్లి రాష్ట్రస్థాయిలో అమలు చేసే విధంగా చేశామన్నారు. వ్యవసాయ శాఖలో శాస్త్రవేత్తల సలహాలను సూచనలను రైతులు తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో ధాన్య సేకరణ ప్రక్రియ 15 ఫిబ్రవరి- 2026 నుంచి మార్చి 31 వరకు ఉంటుందని తదుపరి ఏప్రిల్ -1,2026 నుంచి మే -2026 వరకు ప్రభుత్వం నుండి అనుమతితో ధాన్య సేకరణ జరుగుతుందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజా సమస్యల పరిష్కార వేదికపై ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే రోజు అధిక శాతం రెవెన్యూ విభాగం, భూ సంబంధిత సమస్యలు వస్తూ ఉంటాయని రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారంలో నెల్లూరు జిల్లా ఏడో స్థానంలో ఉందన్నారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే అర్జీలను పరిష్కరించడానికి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.

విమానాశ్రయం ఏర్పాటుకు భూసేకరణ పూర్తి

జిల్లాలోని దగదర్తి వద్ద ఏర్పాటు చేయనున్న గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఈ ప్రక్రియలో గత కలెక్టర్ . ఆనంద్ కృషి చాలా ఉందని తదుపరి తాను పదవీ బాధ్యతలు చేపట్టిన నుంచి దానిని ముందుకు తీసుకెళ్లామన్నారు. ఈ విషయం కేబినెట్ లో కూడా చర్చిస్తామన్నారు. భూసేకరణ విషయంలో కొన్ని కోర్టు కేసులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ నుంచి సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి భూసేకరణ ప్రక్రియ చేస్తామన్నారు. అది ఒక గొప్ప విజయమని తెలిపారు.

ఇండోసోల్ పరిశ్రమ

ఇండో సెల్ పరిశ్రమ స్థాపన గురించి మాట్లాడుతూ పరిశ్రమ స్థాపనకు 1200 ఎకరాలు అందజేశామన్నారు. భూసేకరణ సమస్యలను పరిష్కరించామన్నారు. బిపిసిఎల్ సంస్థ ఏర్పాటుకు 6000 ఎకరాలు సేకరించాలని అందులో సేకరించిన 3,000 ఎకరాలు నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందినవని మిగతా 3000 ఎకరాలు నెల్లూరులోని కావలి డివిజన్లో రెండు గ్రామాల్లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. రానున్న రోజులలో మరిన్ని ప్రాజెక్టులు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.

పేదలకు సొంత ఇల్లు ఏర్పాటు

పేదల సొంత ఇల్లు ఏర్పాటుకు ఏర్పడిన పలు సమస్యలను రాష్ట్ర సిఎం నారా చంద్రబాబు నాయుడు ద ష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎం చెప్పారన్నారు. రానున్న 15/ 20 రోజులలో సమస్యలను అధిగమించి రానున్న ఉగాది నాటికి అందరికీ ఇల్లులు అందేలా కృషి చేస్తామని తెలిపారు.తాను వచ్చిన 100 రోజులలో జిల్లా అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యా శాఖధికారి ఆర్ బాలాజీ రావు సమగ్ర శిక్ష ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య చేతుల మీదుగా బిటిఎ డైరీ, క్యాలెండర్, స్టిక్కర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య మాట్లాడారు. బిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ , అసోసియేట్ అధ్యక్షులు పల్లం వేణు గోపాల్ , ఆదినారాయణ ,జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు , ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ , మనోజ్, రఘు, రవి, రాజశేఖర్, భాగ్యమ్మ, పద్మ సుజాత, హరయ్య,నరసయ్య, డేనియల్, రఘు రామయ్య, ప్రసాద్, శ్రీనివాసులు ఉన్నారు.

పలు చోట్ల పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రాష్ట్ర వ్యాప్తంగా నెలకు రూ. 2700 కోట్లు పింఛన్ల కోసం ప్రభుత్వం వెచ్చి స్తున్నట్లు ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని ముత్యాలతోపు మత్స్యకార పాలెంలో పింఛన్ల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇతర రాష్ట్రాల కన్నా ఎపిలో పింఛన్ల పంపిణీ ప్రక్రియ చరిత్ర స ష్టి స్తుందన్నారు. ఇప్పటి వరకు లబ్ధిదారులకు రూ 50 వేల కోట్లు అందజేసిందని తెలిపారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు కొణతం రఘు బాబు, స్థానిక నేత మాజీ నీటి సంఘం అధ్యక్షులు వీరబోయిన గంగాధర్, కావల్ రెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, వేళ్ళపాలెం రమేష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బైనబోయిన శ్రీనివాసులు, సౌతాములూరు నీటి సంఘం అధ్యక్షులు గోపాల్ నాయుడు, చుక్కపల్లి మల్లికార్జున నాయుడు, వెంకన్నపాలెం నీటి సంఘం అధ్యక్షులు చింత సీతారామయ్య, పామంజి రామకృష్ణ, గ్రామ పెద్దకాపు ముత్యాల రమణయ్య, నడిమి కాపు ఏం ప్రభాకర్, చిన్నకాపు భక్తాన్ని మురళి ఉన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్ : 54వ డివిజన్‌లోని భగత్‌సింగ్ కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగింది. ఒక రోజు ముందే మంత్రి నారాయణ ఇంటింటికెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగుల బాగోగులు స్వయంగా అడిగి తెలు సుకున్నారు. తమ ప్రాంతానికి వచ్చిన మంత్రినారాయణ ,కమిషనర్ నందన్ ,ఇన్‌ఛార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లకు స్థానికులు ఘనస్వాగతం పలికారు.అనంతరం మసీదులో మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు :గత ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు బనాయించి రౌడీషీట్లు నమోదు చేశారని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి నేతల ఒత్తిడితో పోలీసులు షీట్లు ఓపెన్ చేశారని గుర్తు చేశారు. బుధవారం 16వ డివిజన్‌లో పింఛన్ల పంపిణీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఫేక్ రౌడీ షీట్లను తొలగించేందుకు సిఎంతో మాట్లాడతానని మంత్రి నారాయణ చెప్పడాన్ని ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తప్పు పట్టడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో టిడిపి నేతలపై రౌడీ షీట్లు ఓపెన్ చేసి దారుణంగా ఇబ్బంది పెట్టిందని కోటంరెడ్డి గుర్తు చేశారు. తనపై 64 అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉద్యమాలు చెయ్యడం చంద్రశేఖర్ రెడ్డికి చేతకాదని కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయ కక్షలకు, రౌడీయిజానికి వైసీపీ నే కేరాఫ్ అంటూ కోటంరెడ్డి ధ్వజమెత్తారు. పెనుబర్తి సాయి రామ్, యశ్వంత్, క్రాంతి, ఆనంద్, రామ చంద్రయ్యా , మధు ఉన్నారు.

పింఛన్ల పంపిణీ చేస్తున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

విజయమహాల్ సెంటర్ రైల్వే గేటు తెరవాలి

రైల్వే అధికారులకు సిపిఎం వినతి

ప్రజాశక్తి-నెల్లూరు

నగరానికి తూర్పు..పడమర వైపు ఉన్న ప్రాంతాలకు వారధిగా ఉన్న విజయమహల్ రైల్వే గేటును తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక సిపిఎం నాయకులు రైల్వే అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం నగర ప్రధాన రైల్వే స్టేషన్ అధికారులను సిపిఎం నాయకులు ఆర్ శ్రీనివాసుల ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి రైల్వే గేటు మూసివేయడం ఎదురౌతున్న సమస్యలను వివరించారు. గత కొంత కాలంగా ఈ రైల్వే గేటు మూసివేసి ఉండటం వల్ల పగలు, రాత్రి అన్న తేడా లేకుండా ఈ ప్రాంతంలో అసాంఘీక కార్యక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయని.. ఈ నేపథ్యంలో స్థానికులు ఈ మార్గంలో ప్రయాణించాలంటే తీవ్ర భయాందోళనలకు గురౌతు న్నారన్నారు. రైల్వే గేటు మూసి వేసి ఉండటం వల్ల అనారోగ్యానికి గురైన వారు వైద్యసేవల నిమిత్తం పొగతోట ప్రాంతంలో ఉన్న వైద్యశాలలకు అంబులెన్స్‌లల్లో తరలించాలంటే కష్టమౌతు ందన్నారు. విజయమహల్ గేట్ మూసి వేసి ఉంటం వల్ల అండర్ పాస్ మార్గంలో తరలించే సమయంలో ట్రాఫిక్ సమస్య వల్ల అంబులెన్స్‌లో తరలిస్తున్న రోగులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలున్నాయన్నారు. రిక్షా కార్మికులు పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. రైల్వే గేటు మూసి వేసి ఉండటం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న ప్రయివేట్ వైద్యశాలల నిర్వాహకులు పర్యావరణానికి హాని కలిగించే ప్రమాదకరమైన బయో వ్యర్థాలను ఆ ప్రదేశాలల్లో వేస్తున్నారన్నారు. రైల్వే అధికారులు పరిస్థితిని అర్థం చేసుకోని ప్రజల సౌకర్యార్థం విజయమహాల్ రైల్వే గేటును తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే ట్రాక్ ప్రక్కన ప్రమాదకర బయో వ్యర్థాలను వేస్తున్న ఆసుపత్రుల యాజ మాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి. సుధాకర్‌రెడ్డి, ఎ.రమేష్‌బాబు, పి.సురేష్,ఎస్.సిద్దయ్య, బి.చైతన్య, కె.సంపూర్ణ, వి.వెంకటేశ్వర్లు, ఎ.రాజేశ్వరి, పి.కవిత తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

అపోలో ఆస్పత్రిలో

అరుదైన శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి-నెల్లూరు :

నగరంలోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ఓ వ్యక్తికి అరుదైన వైద్య చికిత్సలు నిర్వహించి ప్రాణాలను కాపాడారు. కేవలం మెట్రో నగరాలకే పరిమితమైన ఆ వైద్యం మొట్ట మొదటి సారిగా నగరంలోని అపోలో బ ందం విజయవంతంగా నిర్వహించారు. ఆ వివరాలను అపోలో హాస్పిటల్ చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సల రెడ్డి, ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రావణి రెడ్డి బుధవారం హాస్పిటల్ లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కావలి పట్టణానికి చెందిన 37 ఏళ్ల వయస్సు కలిగిన నాగరాజు అనే వ్యక్తికి నోట్లి నుండి ఆగకుండా తీవ్రమైన రక్తస్రావం అవు తుండటంతో వారి కుటుంబసభ్యులు వైద్యం కోసం అపోలో ఆస్పత్రికి తీసుకొచ్చారన్నారు. అపోలో వైద్యులు నాగరాజుకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు ఓ చోట ఉబ్బి ఉండటమే కాకుండా, రంధ్రం ఏర్పడి ఉండటం వల్ల ఊపిరితిత్తులకు చేరాల్సిన రక్తం బయటకు లీక్ అవుతూ, ఆ రక్తం నోటి నుంచి బయటకు వస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇలాంటి సమస్యలు చాలా అరుదుగా జరుగుతుంటాని, ఆ సమస్యకు చికిత్స కూడా కేవలం మెట్రో నగరాల్లోనే అందుబాటులో ఉంటుందని, ఈ సమస్యకు పరిష్కారం చూపించేందుకు అపోలో వైద్యులు బ్రాంకిల్ ఆర్ట్రీ ఎంబోలైజేషన్ అనే పద్ధతి ద్వారా చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ విధానం ద్వారా ఎక్కడైతే రక్తనాళానికి రంధ్రం పడిందో అక్కడ కాయిన్ ను అమర్చి నోట్లో నుండి వస్తున్న రక్త స్రావాన్ని నివారించామన్నారు. ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకున్నారని వైద్యులు డాక్టర్ భక్తవత్సల రెడ్డి, డాక్టర్ శ్రావణి రెడ్డి తెలిపారు. ఈ తరహా చికిత్స జరగడం నగరంలో ఇదే మొదటి సారి అని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, యూనిట్ హెడ్ డాక్టర్ బింధు భార్గవి రెడ్డి పాల్గొని, మాట్లాడారు. అన్నీ రోగాలకు నగరంలోని అపోలో హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

మాట్లాడుతున్న అపోలో వైద్యులు

ఫేక్ బిల్లులతో పంచాయతీ నిధులు స్వాహా

కోవెరపాలెం గ్రామస్తుల ఆగ్రహం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పంచాయతీల నిధులను స్థానిక ప్రజాప్రతినిధులు అత్య వసరాల పేరిట అనవసర ఖర్చులకు డ్రా చేస్తూ నిధుల ను ఫలహారం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరికి సంబంధిత శాఖల అధికారులు తోడవడంతో పంచాయ తీల్లో నిధుల దుర్వినియోగం యథేచ్ఛగా సాగిపోతోందని చెబు తున్నారు. కోవెరపాలెంలో చెడిపోయిన తాగునీటిని సరఫరా చేసే విద్యుత్ మోటార్ స్థానంలో సింగల్ ఫేజ్ కొత్త విద్యుత్ మోటార్‌ను ఏర్పాటు చేశారు. అంతవరకు బాగానే ఉంది. అయితే ఇక్క డ ట్విస్ట్ ఏమిటంటే ఈ విద్యుత్ మోటార్ రేట్ రూ. 25-30 వేలతో ఉండగా, పంచాయతీలో ఏకంగా రెట్టింపు బిల్లు (రూ. 59 వేలు) చేయడం గమనార్హం. ఈ మేరకు సుమారుగా రూ. 25- 30 వేలు స్వాహా అయినట్లు తెలుస్తోంది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి నాయకులు, సర్పంచ్ తలమంచి సురేంద్రబాబు తన పదవికి రాజీనామా చేయడంతో ప్రస్తుతం ఉప సర్పంచ్ గంగపట్నం రమణయ్య ఇన్‌ఛార్జి సర్పంచ్ బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం పంచాయతీ నిధులు దుర్వినియోగంలో ఇన్‌ఛార్జి సర్పంచ్ రమణ య్య హస్తం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రూ. కాగా 25 వేల విద్యుత్ మోటార్‌కు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఏకంగా రూ. 59 వేలు బిల్లు ఎలా మంజూరు చేశారన్న దానిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కొవెరపాలెంలో ఏర్పాటు చేసిన సింగల్ ఫేజ్ విద్యుత్ మోటార్

రూ. 56 వేలు బిల్లు చేశాం..

ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ

సింగిల్ మోటార్ కు 56 వేల రూపా యలు బిల్లు చేసినట్లు ఇన్‌ఛార్జి ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హజరత్ తె లిపారు. విద్యుత్ మోటార్ కొనుగోలుకు, పైప్ లైన్ రిపేర్ల కోసం బిల్లు మంజూరు చేసినట్లు ఏఇ వివరణ ఇచ్చారు.రూ. 30 వేల విద్యుత్ మోటార్ కోసం రూ. 58, 969కు మంజూరు చేస్తే రూ. 56 వేలు బిల్లు చేసినట్లు ఏఇ చెబుతుండడం గమనార్హం. ఈ గోల్మాల్ వ్యవహారంపై విచారణ జరిపి వాస్తవాలు వెలికి తీయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

సైబర్ నేరాలపై ప్రజలందరు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరూ అవ గాహన కలిగి ఉండాలని ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల హాజరైయ్యారు. పలువురు వాకర్స్, సీనియర్ సిటిజన్స్ పాల్గొని కీలక సూచనలు చేశారు. ఎస్‌పి మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఓ వైపు సాంకేతికత సరి కొత్తపుంతలు తొక్కుతుంటే మరో వైపు సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. తక్కువ సమయంలో సులువుగా ఎక్కువ డబ్బులు సంపాదిం చాలనే ఆశను సైబర్ నేరగాళ్లు అస్త్రంగా ఎంచుకుం టున్నారు. తస్మాత్ జాగ్రత్త అన్నారు. సైబర్ నేరాలపై దాడుల వల్ల వ్యక్తిగతంగా ఆర్థికంగా భారీ నష్టం వాటిల్లుతుందన్నారు. సోషల్ మీడియా వేదికగా వేధింపులకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నామన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా మన వ్యక్తిగత వివరాలను తెలుసుకుని మన గోప్యతకు భంగం కలిగే విధంగా సైబర్ నేరగాళ్లు ప్రవర్తిస్తున్నారని అట్టి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని పరిచయం లేని వారితో సన్నిహితంగా ఉండరాదని పలు సూచన చేశారు. సైబరు నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినపుడు ఎటువంటి సంకోచం, సందేహాలు పెట్టుకోకుండా వెంటనే ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం జిల్లాలో జరిగిన పలు సైబర్ నేరాలను వివరించి, సైబర్ నేరాలు జరుగు విధానాలు, నివారణ చర్యలను అందరికీ అవగాహన కల్పించారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, నగర ఇన్‌ఛార్జి డిఎస్‌పి గిరిధర్ , రూరల్ డిఎస్‌పి గట్టమనేని శ్రీనివాస రావు , ఎస్‌బి డిఎస్‌పి శ్రీనివాస రావు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్, మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు. మస్తాన్ బాషా ఉన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి అజిత వేజెండ్ల

నగరాభివృద్ధికి తీర్మానాలు

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :అజెండాలోని అన్ని అంశాలు నగరాభివృద్ధే ధ్యేయంగా రూపొందిచామని ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నగర పాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ అధ్యక్షత వహించారు. నగర పాలక సంస్థ అన్ని డివిజన్ల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో మొత్తం ప్రవేశపెట్టిన 187 తీర్మానాలను అజెండాగా ప్రకటిం చారు. ఇన్‌ఛార్జి మేయర్ మాట్లాడుతూ అజెండాలోని అన్ని అంశాలు నగరాభివృద్ధే ధ్యేయంగా రూపొందిం చామన్నారు. పారిశుధ్య వాహనాల కొనుగోలు, ఉద్యోగుల ప్రమోషన్లు తదితర అంశాలను అజెండాలో పొందుపరిచామని తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో ఎలాంటి వాగ్వివాదాలు, గొడవలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకుని, ప్రతి ఒక్క కార్పొరేటర్ తన డివిజన్ కు సంబంధించిన సమస్యలను కౌన్సిల్ ద ష్టికి తీసుకువచ్చేలా ప్రణాళిక బద్ధంగా సభను నిర్వహించామని మేయర్ తెలిపారు. కమిషనర్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో పాటు నగర ప్రజలందరి సహకారంతో నెల్లూరు నగర పాలక సంస్థ ఉన్నతి సాధించేలా సమన్వయంగా క షి చేస్తామని మేయర్ ఆకాంక్షించారు.సభలో కార్పొరేటర్లు తమ డివిజన్ల పరిధిలో ప్రస్తావించిన వివిధ అంశాలను పరిష్కరించేందుకు కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్, కో ఆప్షన్ సభ్యులు జమీర్, వహీదా, నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కార్పొరేటర్లు, కమిషనర్ వై.ఓ నందన్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్

నీటి తొట్టెను పరిశీలిస్తున్న అధికారి

డెంగీ, మలేరియా నివారణపై తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ నెల్లూరుపాలెం ప్రాంతంలో డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణపై అధికారులు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి హుసేనమ్మ నెల్లూరుపాలెం ఎస్సీ కాలనీలో డోర్ టు డోర్ హౌస్ విజిట్ నిర్వహించారు. ప్రతి శుక్రవారమూ నిర్వహించే 'డ్రై డే ఫ్రైడే' కార్యక్రమంలో భాగంగా ఇళ్ల చుట్టూ, డ్రెయినేజీలలో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రజలకు స్పష్టమైన సూచనలు చేశారు. నీరు నిల్వల వల్ల దోమలు పెరిగి ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరించారు.అనంతరం ఆమె ఎలిమెంటరీ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత గురించి ప్రశ్నలు వేసి, వారికి అర్థమయ్యే విధంగా చేతులు కడుక్కోవడం, పరిసరాల శుభ్రత, నీటిని కప్పి ఉంచడం వంటి విషయాలను వివరించారు.తదుపరి యూపీహెచ్‌సీను కూడా సందర్శించిన జిల్లా మలేరియా అధికారి, ల్యాబ్‌లోని రికార్డులను పరిశీలించి, పరీక్షల నిర్వహణ తీరును సమీక్షించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. అస్మా, హెచ్ఇఒ ఎస్. సుధాకర్,జి.రవీంద్రరెడ్డి పాల్గొని, వ్యాధుల నివారణకు సమన్వయంతో పని చేయాలని సూచించారు.అధికారుల ఈ చర్యలతో ప్రజల్లో అవగాహన పెరిగి, డెంగీ,మలేరియా వంటి వ్యాధులను నియంత్రించొచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం:మండలంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు.మండల వ్యాప్తంగా 6025పెన్షన్లు ఉండగా 5564మందికి పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. 92శాతం పంపిణీ జరిగినట్లు తెలిపారు.16 గ్రామ సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది ఉదయం 6 గంటల నుండి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పంచాయతీలలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. లింగంగుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మెట్టుకురు కృష్ణారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిప్యూటీ ఎంపీడీఓ షానవాజ్ , పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. జనవరి ఒకటో తేదీన ఆప్షనల్ హాలిడే ప్రకటించడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇబ్బంది కలగకుండా ముందుగానే పంపిణీ చేయడంతో హర్షం ప్రకటించారు.

అవార్డులు అందజేస్తున్న దృశ్యం

ఉత్తమ సేవా కార్యకర్త అవార్డులు

ప్రజాశక్తి-ముత్తుకూరు :సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన 32 మంది టిడిపి కార్యకర్తలకు ఉత్తమ సేవా కార్యకర్త అవార్డులను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యతను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలిస్తున్న అధికారులు

23 అర్జీలకు పరిష్కారం చూపిస్తాం

ప్రజాశక్తి-ముత్తుకూరు:నెలలో ఒక గ్రామాన్ని నాలుగుసార్లు సందర్శించి గ్రామ సభ నిర్వహించగా వివిధ రకాల సమస్యల పైన వచ్చిన 23 అర్జీలను ప్రణాళికబద్ధంగా రికార్డుల ప్రకారం పరిష్కారం చేస్తామని రెవెన్యూ శాఖ డిప్యూటీ తహశీల్దార్ రాజేష్ వెల్లడించారు. చివరి రోజు గ్రామసభ ను బుధవారం బ్రహ్మ దేవి గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ నిర్వహించింది. ఈ సందర్భంగా ఉప తహశీల్దార్ మాట్లాడారు. రైతులు అందజేసిన భూముల సమస్యల అర్జీలను సర్వే ప్రక్రియ ద్వారా పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధీర్, వీఆర్వో నారాయణ, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే కఠినమైన చర్యలు

ప్రజాశక్తి-విడవలూరు:మండల ప్రజలకు ఎస్ఐ నరేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు పోలీసు శాఖ అధికారికంగా చేయు సూచన, గంజాయి వినియోగం, విక్రయం, రవాణా, స్వాధీనంలో ఉంచుకోవటం అనేవి చట్టరీత్యా తీవ్రమైన నేరాలన్నారు. గంజాయి తాగే వారితో అమ్మే వారితో సంబంధాలు కలిగి ఉండటం కుడా చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వారి పై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు పాల్పడే వారిపై ఎన్.డీ.పి.ఎస్ చట్టం కింద నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామన్నారు.. సమాజం పట్ల, కుటుంబాల పట్ల భాధ్యత లేకుండా చెడు వ్యసనాలకు బానిసై, తుంటరి చర్యలు చేస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీయిజం చేలాయించే వారిపై, అక్రమంగా భూములను కబ్జా చేసే వారి మీద, మాయమాటలు చెప్పి ప్రజల వద్ద నుంచి మోసంతో అధిక మొత్తంలో డబ్బులను కాజేసి వారి మీద చట్టరీత్యా తీవ్రమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మాట్లాడుతున్న కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

భవిష్యత్తుకు అనుకూలంగా మాస్టర్ ప్లాన్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: ప్రస్తుత అవసరాలకు అనుకూలంగా కాకుండా రానున్న20- 30 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ రూపుదించాలని నుడా అధికారులను కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి రెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. పట్టణ పరిధిలోని కె ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నుడా మాస్టర్ ప్లానింగ్ అభిప్రాయాల కార్యక్రమంలో బుధవారం ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలకు భంగం కలగకుండా పట్టణం అభివృద్ధి చెందేలా మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంగా ఉండి మాస్టర్ ప్లాన్ అమలు చేయాలన్నారు. తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యర్థాల నిర్వహణ శాశ్వతంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ సమస్యలను ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకొని బైపాస్ రోడ్డు, జంక్షన్లు లాంటి అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. పట్టణంలో పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు, బస్ స్టాండ్ లు వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కమిషనర్ డి బాలకృష్ణ, వైస్ చైర్మన్లు పటాన్ నస్రిన్, ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, నుడా అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు నియంత్రణకు పటిష్టచర్యలు

మాట్లాడుతున్న ఎస్‌పి

ప్రజాశక్తి -నెల్లూరు:జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకర్ల సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాలకు సంబంధించి గత ఏడాది 85 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 101 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఈ కేసులకు సంబంధించి బాధితులు రూ. 23,57,97,426లు నగదు తమ అకౌంట్ల నుంచి మాయం అయ్యాయని రకరకాల పద్ధతుల్లో సైబర్ కేసులు నమోదు కాగా పోలీసులు విచారణ చేపట్టి రూ.1,07, 71,858లు రికవరి చేసి బాధితులకు అందజేశామన్నారు. గత ఏడాది 8 మర్డర్ ఫర్ గైన్ కేసులు నమోదు కాగా ఈ ఏడాది 5 కేసులు మాత్రమే నమోదు అయ్యాయని, అంటే 37.50 శాతం జిల్లాలో మర్డర్ ఫర్ గైన్ నేరాలు తగ్గాయన్నరు. అదే విధంగా గత ఏడాది 45 హత్యా నేరాలకు సంబంధించిన కేసులు నమోదు కాగా ఈ ఏడాది 39 కేసులు నమోదు అయ్యాయన్నారు. 13.34 శాతం తగ్గుముఖం పట్టాయన్నారు. రూ.2.28 కోట్ల విలువ చేసే 1140 మొబైల్ ఫోన్లను పోలీసులు అత్యాధునిక ,సాంకేతిక పద్ధతులను వినియోగించి రికవరి చేసి బాధితులకు అందజేశామన్నారు. గతంలో జిల్లాలో చోటు చేసుకున్న ఫోక్స్, రేప్, మర్డర్ , ఇతర నేరాలకు సంబంధించి కోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించి నిందితులకు చట్టప్రకారం జైలు శిక్ష , జరిమానా పడే విధంగా కోర్టు పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టపరిచామన్నారు. ఈ క్రమంలో ఫోక్స్, రేప్ కేసులకు సంబంధించి 15 మందికి, హత్య కేసులల్లో 8 మంది నిందితులకు, హత్య ప్రయత్నం కేసులల్లో ఇద్దరు నిందితులకు శిక్షలు పడే విధంగా ఆధారాలను సేకరించి కోర్టుకు పోలీసులు హాజరు పరిచారన్నారు. ఈ ఏడాది 34 గంజాయి కేసులు నమోదు చేసి 510.12 కిలోల గంజాయి సీజ్ చేశామని, 14 వాహనాలను స్వాధీనం చేసుకోని 102 నిందితులను కోర్టుకు హాజరు పరిచామన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న 677 మందిపై షీట్లు ఓపెన్ చేశామన్నారు. వీరితో పాటు జిల్లాలో పలు కేసుల్లో నిందితులుగా ఉంటున్న, చెడు ప్రవర్తన కలిగిన 4210 మందిపై నిరంతరం పోలీసు నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఫోక్స్ కేసులో నిందితులుగా ఉన్న 256 మందిపై సెక్సువల్ అఫెండర్ షీట్స్ ఓపెన్ చేశామన్నారు.జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం విక్రయాలకు సంబందించి 55 కేసులు నమోదు చేసి 58 మంది నిందితులను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 123.11 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. లింగ సముద్రం పోలీసు స్టేషన్ పరిధిలో నాటు సారాయి తయారు చేస్తున్న ఒక నిందితుడిని అరెస్టు చేసి 50 లీటర్ల ఎఫ్‌జె వాష్‌ను ధ్వంసం చేశామన్నారు. జిల్లాలో మహిళలపై చోటు చేసు కుంటున్న నేరాలను నియంత్రింతే చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుందని, ఈ క్రమంలో 7 శక్తి టీమ్స్‌ను పోలీసు శాఖ ఏర్పాటు చేసి 22,678 మందికి శక్తి యాప్‌ను ఇన్‌స్టాలేషన్ చేశామని, 4570 అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా జిల్లాలోని 5 జాతీయ రహదారులు, 14 రాష్ట్ర రహదారులతోపాటు వివిధ ప్రాంతాలల్లో రోడ్డు ప్రమాదాలు చేసుకుంటున్న 33 బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ఏడాది 902 రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా 514 మంది మరణించారన్నారు.

కోవూరు అభివృద్ధికి శ్రీకారం

రోడ్డు ను ప్రారంభిస్తున్న కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు పంచాయతీ 10వ వార్డులో పెన్షన్ పంపిణీ చేసిన అనంతరం కోవూరు పట్టణంలోని రామిరెడ్డి తోట ప్రాంతంలో 17 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, 50 లక్షల వ్యయంతో పూర్తయిన పీటర్స్ కెనాల్ కల్వర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికలకు ముందు చేసిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. వయోవృద్ధుల గౌరవమైన జీవితానికి గతంలో మూడు వేలుగా ఉన్న పెన్షన్ మొత్తాన్ని నాలుగు వేలుగా పెంచామన్నారు. వికలాంగుల పెన్షన్‌ను రెట్టింపు చేసి ఆరు వేలుగా ఇస్తున్నామని, ప్రతి నెలా తొలి తేదీన క్రమం తప్పకుండా పెన్షన్లు ఇళ్లకే వెళ్లి అందజేస్తున్నామని పేర్కొన్నారు.పెరిగిన ట్రాఫిక్‌ను, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పీటర్స్ కెనాల్‌పై ఉన్న కల్వర్ట్‌ను 4.5 మీటర్ల నుంచి 16.5 మీటర్ల వరకు విస్తరించి నిర్మించామని వివరించారు. ఈ నిర్మాణానికి ఎంపి లాడ్స్ నిధుల ద్వారా 50 లక్షలు కేటాయించిన రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీగా ఉన్న కోవూరును మున్సిపాలిటిగా అప్‌గ్రేడ్ చేయడానికి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సమ్మతిం చినట్లు వెల్లడిస్తూ, త్వరలో పుర పాలక హెూదా లభించనున్న కోవూరులో రోడ్లు, డ్రెయిన్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామని చెప్పారు.15వ ఆర్థిక సంఘ నిధుల ద్వారా ఒక కోటి యాభై లక్షలు, జల్ జీవన్ నిధుల ద్వారా ఒక కోటి నలభై ఐదు లక్షలు తాగునీటి అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. అదనంగా కోవూరు పట్టణ అభివృద్ధి కోసం ఆరు కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పనులు చేపట్టినట్లు వివరించారు.కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ధన్య వాదాలు తెలుపుతూ, ప్రజలకు ఎప్పటి కప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే క్రమంలో సహకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

అదనపు భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు

పేదలు, నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతో కాపు భవన్ ను వాడుకోవచ్చని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. బుధవారం స్థానిక 41 డివిజన్, ఇరుగాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన కాపు భవన్ అదనపు అంతస్తు భవనాలను సుమారు రెండు కోట్ల రూపాయల అంచనా తో ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో మంత్రి పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ 2014 -19 కాలంలో అప్పుడు ఉన్న 13 జిల్లాలలో జిల్లాకు ఒక కాపు భవన్ ఉండాలని అప్పటి ముఖ్యమంత్రి సూచించడం జరిగింది అన్నారు. తదనుగుణంగా మూడు ఎకరాల 41 సెంట్లు భూమిని ఇరగాలమ్మ దేవాలయం వద్ద 41 డివిజన్లో కేటాయించారు. భవన నిర్మాణానికి తమ పిల్లలు కోటి రూపాయలు అప్పట్లో ఇచ్చారన్నారు. గత కొంతకాలంగా భవనం నిరాదరణకు గురై మంచినీటి వసతి లేక, శ్లాబులు పెచ్చుటూడడం వంటివి జరిగాయని తెలిపారు.కాపు భవన్ ను వేరొకరు ఆక్రమించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు భవనం ఏర్పాటుకు రెండు కోట్లతో అంచనాలు వేయడం జరిగిందని దానిలో కోటి రూపాయలు నారాయణ గ్రూప్ నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. మరో కోటి రూపాయలు ఫండ్స్ ద్వారా అందజేశామని తెలిపారు. జూన్ -12,2026 నాటికి పనులు పూర్తి చేసి కాపు భవన్ ని ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు. కాపు భవన్ నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని దానికి కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:మండల పరిధిలోని ఏఎస్పేటలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు విచ్చేసిన సందర్భంగా కామాక్షితాయి కళ్యాణమండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రజాశక్తి 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, ఆత్మకూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు, టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరికట్ల జనార్ధన నాయుడు, మర్రిపాడు టిడిపి నాయకులు, ఏ ఎస్ పేట విలేకరి జల్లి. శ్రీనివాసులు, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విఎస్‌యులో క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-కావలి:విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్ కావలిలో బుధవారం వి ఎస్ యు కావలి జోన్ క్రికెట్ సెకండ్ సెమీ ఫైనల్స్ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిలుమూరి శ్రీనివాసరావు, టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ పి ప్రసాద్ రెడ్డి, సీనియర్ క్రీడాకారుడు లక్ష్మీనారాయణ,ఆర్గనైజింగ్ సెక్రటరీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చేవూరు మణికంఠ,తిరుపాలు వాయిల శ్రీనివాసులు క్రీడాకారులను పరిచయం చేశారు.. ప్రిన్సిపల్ టాస్ వేయగ శ్రీ చైతన్య కాలేజీ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 15 ఓర్లకి 124/5పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ దిగిన విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీ కావలి వారు 11 ఓవర్స్ లొ 125ఎ2 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో విక్రమ సింహపురి కళాశాల కావలి జట్టు విజయ దుందుభి మోగించింది. రేపు జరగబోయే ఫైనల్స్ లో జవహర్ భారతి కళాశాల జట్టు, విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీ జట్టు తలపడతాయి.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి సూచనల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను ఒకరోజు ముందుగానే బుధవారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో పంపిణీ చేశారు. మున్సిపాలిటీలోని ౹4, 5, 20 వార్డుల పరిధిలో అర్హులైన పింఛన్‌దారులకు ముందస్తుగా పింఛన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమం లో కాపా వెంకట సుబ్బానాయుడు, దాసరి మధు, మస్తాన్ రెడ్డి, మహబూబ్ బాషా, నాయబ్, నాగులూరి చిన్నబ్బయ్య , టి. అంగడి భాష, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ఆసరాగా నిలుస్తోందని ఆత్మకూరు టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి అన్నారు.. బుధవారం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి సూచనలు మేరకు ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ లో భాగంగా బుధవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధి లోని 09 వార్డులో వ ద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ పంపిణీ తుమ్మల చంద్రారెడ్డి పంపిణీ చేశారు

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మర్రిపాడు:స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938, మండల శాఖ 2026 సంవత్సరం డైరీ, క్యాలె ండర్ ను మండలం విద్యా శాఖా ధికారి పి.తి రుప తయ్య ఎంఇఒ కార్యాల యంలో సోమవారం ఆవిష్కరిం చారు.ఏపీటీఎఫ్ మండల శాఖ ఉపాధ్యాయులకు, పాఠశాలలకు అవసరమైన వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లు, మధ్యాహ్న భోజనం మెనూ, సిఎల్ బుక్, పాకెట్ బుక్‌లను ఎంఇఒ, ఫెడరేషన్ బాధ్యులు కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అధికారులు కలిసి నూతన సంవత్సరంలో విద్యాపరంగా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిం చారు. అనంతరం మండలం లోని పాఠశా లల్లోని ఉపాధ్యా యులకు ఫెడరేషన్ బాధ్యులు క్యాలెండర్లు, సిఎల్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎం.సుధాకర్‌రెడ్డి, అధ్యక్షులు ఎం.శ్రీనివాసులు రెడ్డి, పి.శివరామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర రాజు, ఎన్ చిన్న వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు వితరణ

ప్రజాశక్తి-మర్రిపాడు:మండల విద్యాశాఖ కార్యాలయానికి బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిజివేముల సురేంద్రనాథ్ రెడ్డి 20 కుర్చీలను అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య, ధనలక్ష్మి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

కావలికి జిల్లా హోదా కల్పించకపోవడం విచారకరం

ప్రజాశక్తి-కావలి :కావలిని జిల్లాగా చేయడాన్ని విస్మరించారని మహిళా సామాజిక కార్యకర్త చాకలి కొండ శారద పేర్కొన్నారు.. నాటి శాసనసభ్యులు , పార్లమెంటు సభ్యులు దీనిని గురించి పట్టించు కోలేదన్నారు.ప్రస్తుత ప్రభుత్వం కూడా ," విద్యాకేంద్రంగా అంగన్వాడీ నుండి పీజీ , ఇంజనీరింగ్ విద్యదాకా కేంద్రంగా అభివృద్ధి చెందిన ., వస్త్ర వ్యాపారంలో ' రెండవ ముంబై ' గా పేరుతెచ్చుకున్న, అన్నిరకాల వాణి జ్యాలు , వ్యవసాయం పాడిపరిశ్రమగా అభివృద్ధి చెందిందన్నారు. కావలిప్రస్తుత శాసన సభ్యులు , పార్లమెంట్ సభ్యులు పట్టించుకుని ' కావలి జిల్లా ' ఏర్పాటు చేసి ఉంటే కావలి పట్టణ , నియోజక వర్గ నివాసులకు " కొత్త సంవత్సర కాను క " అయి వుండేది . రాష్ట్ర చరిత్రలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పేరుచిరస్థాయిగా నిలిచి ఉండేదన్నారు.

ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులకు సన్మానం

ప్రజాశక్తి-కావలి

స్థానిక బాపూజీ నగర్ లోని బీసీ బాలికల వసతి గృహ సముదాయ ఆవరణలో బుధవారం కావలి ఆర్‌డిఒ ఎం సన్నీ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కావలి ఎక్సైజ్ సిఐ సుంకర శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి- ఫోర్ పథకంలో భాగంగా ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు తన సొంత సొమ్ముతో బాలికల వసతి గృహంలో 335 మంది బాలికలకు ఉపయోగపడేందుకు సెప్టిక్ ట్యాంకుకు దాదాపు 50 వేల రూపాయలు వెచ్చించి, బాగు చేయించారు.దాత సహాయానికి కృతజ్ఞతగా బాలికల వసతి గృహం వార్డన్లు, సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారి అరుణమ్మలు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సెప్టిక్ ట్యాంక్ నిండిపోయి బాలికలు ఇబ్బంది పడుతున్న సమయంలో ప్రభుత్వ పి - ఫోర్ పథకంలో దాతలు సహకరించే ఈ స్కీం తమ వసతి గ హానికి ఒక వరంగా మారిందని తెలిపారు. తమ వసతి గ హానికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయిస్తున్న పి - ఫోర్ కోఆర్డినేటర్ సత్యానందం కు కావలి ఆర్డిఓ ఎం. సన్నీ వంశీకృష్ణకు వారు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఆర్‌డిఒ చేతుల మీదుగా ఎక్సైజ్ సీఐ సుంకర శ్రీనివాసులుకి శాలువా కప్పి, ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో వసతిగృహాల సంక్షేమాధికారులు విజయమ్మ, నాగేశ్వరి, బండి కోటి చలపతిరావు, సిబ్బంది, పిఫోర్ బృంద సభ్యులు, బాలికలు పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-కావలి: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ భవన్లో 2026 జనవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సర్వీస్ పెన్షనర్లకు, ఫ్యామిలీ పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్లు చేయబడునని పెన్షనర్లసంఘం గౌరవధ్యక్షులు ఆకుల రమణయ్య, అధ్యక్షులు రవి కుమార్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ నెంబరు, పి.పి.ఒ నెంబరు, సి.యఫ్.యం. యస్ ఐ.డి నెంబరు, బ్యాంకు ఎకౌంటు నెంబరుతో బాటు మొబైల్ ఫోన్ కూడా తీసుకొని రావలెనని తెలియజేశారు.

సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి.

ప్రజాశక్తి-బిట్రగుంట.:సిఐటియు ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరుగు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని బోగోలు మండలం సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి పేర్కొన్నారు. బోగోలు మండలం సిపిఎం కార్యాలయంలో అఖిలభారత మహాసభ ను జయప్రదం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు తుమ్మల వెంకయ్య, బోగోలు మండలం సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి సిపిఎంకార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అలనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు, జాన్, సిఐటియు కార్మిక సంఘం నాయకులు, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై సమావేశం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:ఆత్మకూరు డివిజన్లోని ఏఎస్ పేట మండల సమాఖ్య లో ప్రకృతి వ్యవసాయ కన్వర్జేన్స్ మీటింగ్ ఏపీఎం సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. అందులో ముఖ్య అతిథిగా జిల్లా నుంచి పిడి మేడం పాల్గొ న్నారు. ఎన్ ఎం ఎన్ఎఫ్ గ్రామాల లోని వివోఏలను ట్రైనీ ఐ సి ఆర్ పి లకు పరిచయం చేశారు. కార్యక్రమంలో ఎఫ్ ఎం టి సుబ్బరాయుడు, సీసీలు, విఒఎలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి - కావలి.

నూతన ఆంగ్ల సంవత్సరం 2026 ప్రతి ఒక్కరీ జీవితం లో సరికొత్త వెలుగులు నింపాలని కావలి శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆకాంక్షించారు.గురువారం ఆంగ్ల సంవత్సరఆరంభాన్ని పురస్కరించుకుని కావలి నియోజకవర్గ ప్రజలకు ఆయన హ దయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.గతేడాది చేదు అనుభవాలు, బాధాకరమైన జ్ఞాపకాలు మరిచిపోయి, ఈ నూతన సంవత్సరం ప్రతి కుటుంబా నికి కొత్త ఆశలు, కొత్త విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి నారాయణ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ..ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో సరికొత్త ఆనందాన్ని, విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నట్లు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో శ్రేయస్సుతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, నూతన సంవత్సరంలో చేపట్టే ప్రతి పనిలోనూ విజయం వరించాలని శుభాభినందనలు తెలియజేశారు.

ఎస్ఐ జమాల్‌కు సన్మానం

ప్రజాశక్తి-కావలి: జవహర్ భారతి డిగ్రీ, ఇంటర్మీడియట్ కాలేజీల అథ్లెటిక్ మీటు వాలీబాల్ క్రీడాకారులు అందరూ కలిసి బుధవారం జమాల్ వల్లి సబ్ ఇన్స్పెక్టర్ లో పని చేస్తూ,ఈరోజు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఆయనను సన్మానించారు. వాలీబాల్ పోటీలను నిర్వహించుకుని బహుమతి ప్రదానం చేశారు.

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

గండవరపు హరిత, భర్త గండవరపు వెంకట రమణారెడ్డి, డోర్ నెం.24-6-28 రు, ఫ్లాట్ నెం.101, ఫ్రైడ్ గార్డెన్స్, సర్వతి నగర్, దర్గామిట్ట, నెల్లూరు. ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడం ఏమనగా నా **తేది: 31-12-2025** న ఇంటి వద్ద నుండి కె.వి.ఆర్ పెట్రల్ బంక్ దగ్గర నా **ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు నెం. 1387/2010** జెరాక్స్ కొరకు తీసుకొని పోవుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషకం పొందగలరు.

గండవరపు హరిత,
భర్త గండవరపు వెంకట రమణారెడ్డి,
డోర్ నెం.24-6-28 రు, ఫ్లాట్ నెం.101,
ఫ్రైడ్ గార్డెన్స్, సర్వతి నగర్,
దర్గామిట్ట, నెల్లూరు. సెల్: **9440162534**

SUMMONS UNDER ORDER V RULE 5 OF C.P.C
IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, GUDUR
O.S No 264 / 2023

Kapuluru.Radhika .... Plaintiff

V.S

1.Katta.Venkateswarlu (Died)
2.Katta.Dharmamma and others
.... Defendants

Notice Defendant No 5

Katta.Padma,
D/o late Katta.Venkateswarlu,
Kodandaramapuram, Manubolu Village, Manubolu Mandal, SPSR Nellore Dt.

Whereas the plaintiff filed the suit before the court for recovery of suit amount and subsequent interest basing on the promissory note executed by the husband of the defendant No 2 and father of defendant No 3 to 5 by namely Katta.Venkateswarlu in favour of the plaintiff as his assets are succeeded to all of you and you and other defendants are jointly enjoying the same. Therefore you and other defendants are jointly liable to pay the suit amount to the plaintiffs out of the estate of the deceased borrower by namely Katta.Venkateswarlu. As such you are being a defendant No 5 in the suit hereby directed to appear before this Hon'ble court on 19th day of January 2026 at 10-30 A.M either personally or through advocate and give answers accordingly. If you are failed to comply the orders of the Hon'ble court, the matter will be decided in your absence.

S.Gangi Reddy M.A,B.L
Advocate for the Plaintiff
Cell No :9440658156